



## సీఎం చంద్రబాబు నాయుడు కి ఆహ్వానం పలికిన ఎంపీ వేమిరెడ్డి

### ఎఐ సమ్మిట్ లో పాల్గొననున్న సీఎం అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులతో భేటీ



**నెల్లూరు రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ లోని ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం కు ఎంపీ ఆహ్వానం పలికారు. AI, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీకి పెట్టుబడులు, సంస్థలు సాధించేలా సీఎం చంద్రబాబు పర్యటన సాగనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ తోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం ఏర్పాటు కోసం యూనిసీసీ సంస్థతోనూ ఒప్పందం జరుగనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన, అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ సమావేశం, వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్ డమ్ కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అనంతరం అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే తో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం కానున్నారు.

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 1683 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 67.559 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎన్ఎఫ్సికి 700, పెన్నా డెల్టా 2500, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.149 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## మద్దతు ధరకే శనగ పంట కొనుగోలు

- క్వింటాల్‌కు రూ.5,875 మద్దతు ధరతో శనగ కొనుగోలు
- ఫిబ్రవరి 20, నుంచి మార్చి 2 వరకు రిజిస్ట్రేషన్ - చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం
- జేసి మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో సాగు చేసిన శనగ పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జాయింట్ కలెక్టర్ జేసి మొగిలి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్ /ఎన్‌సీసీఎఫ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా రైతుల వద్ద నుంచే శనగ కొనుగోలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో ఈ సీజన్‌లో 8,473 ఎకరాల్లో శనగ పంట సాగు చేయబడిందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన శనగకు క్వింటాల్‌కు రూ.5,875 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రైతులు ముందుగా తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 20, 2026 నుండి మార్చి 02, 2026 వరకు (10 రోజులు) కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం చిన్న, సన్నకారు రైతుల నుండి ముందుగా, తరువాత పెద్ద రైతుల నుండి కొనుగోలు జరుగుతుందని చెప్పారు.ప్రతి రైతు నుంచి రోజుకు గరిష్టంగా 40 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయబడుతుందని తెలిపారు. రైతులు తమ శనగ పంటను బాగా ఆరబెట్టి, తేమ శాతం 14 శాతం లోపు ఉండేలా చూసుకొని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయించిన తేదీన కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఆధారంగా రైతులకు ముందస్తుగా కొనుగోలు తేదీలు కేటాయిస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రంలో పంటను జల్లెడ వేసి తేమ శాతం మరియు ఇతర నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన శనగను మార్క్‌ఫెడ్ సమకూర్చిన కొత్త గోనె సంచుల్లోకి మార్చి, రైతుల గోనె సంచులు తిరిగి ఇస్తామని, ఖాళీ గోనె సంచులు ముందుగా ఇవ్వబడవని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన మొత్తాన్ని గిడ్డంగి వద్ద ఆమోదించిన సరుకు మాత్రమే 5 రోజుల్లో రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలు సక్రమంగా ఉన్నాయో లేదో ముందుగా ధృవీకరించుకోవాలని సూచించారు.

**ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట నాణ్యత ప్రమాణాలు**

తేమ శాతం - 14 శాతం లోపు ఇతర వ్యర్థ పదార్థాలు - 1 శాతం ఇతర పప్పుదినుసు గింజలు - 3 శాతం దెబ్బతిన్న గింజలు - 3 శాతం కొద్దిగా దెబ్బతిన్న / రంగులేని గింజలు - 4 శాతం పక్వానికి రాని గింజలు - 6 శాతం ఇతర శనగ రకాల గింజలు - 2 శాతం పురుగు పట్టిన గింజలు - 4 శాతం మించరాదన్నారు.

**ముఖ్య గమనిక:**

నాణ్యత ప్రమాణాలు పాటించని, రంగు మారిన లేదా గత సంవత్సరం పండించిన శనగలను కొనుగోలు చేయబోమని జేసి స్పష్టం చేశారు. శనగ పంటను విక్రయించడంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 8978381839 / 8985084988 / 6309009805 నంబర్లను సంప్రదించవచ్చని జాయింట్ కలెక్టర్ జేసి ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు ఆర్దికంగా ఎదిగినప్పడే నవసమాజ నిర్మాణం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**బుచ్చి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మహిళలు ఆర్దికంగా ఎదిగినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యమౌతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో మెప్మా ఆర్థిక సహాయంతో స్వయం సహాయక సంఘం ఆద్వర్యంలో మొహసిన్ అనే పొదుపు మహిళ నూతనంగా ఏర్పాటు చేసిన శారీరోలింగ్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు సిఎం నారా చంద్రబాబునాయుడు ద్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టి 25 ఏళ్ళు పూర్తి కావస్తుండడం గర్వకారణమని అన్నారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బం వగా ద్వాక్రా సంఘాల విజయాలను పురస్కరించుకోని సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకోబోతున్నామ ని ఆమె వెల్లడించారు. నాడు చంద్రబాబునాయుడు వేసిన ద్వాక్రా సంఘాల పునాది నేడు మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆత్మ విశ్వాసానాకి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులై నేడు స్వయం ఉపాధీ రంగాల్లో రాణించడం మహిళా సాధికారతకు నిదర్శనం అని అన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. పొదుపు మహిళల ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెంలో ప్రారంభించిన ఈ శారీరోలింగ్ సెంటర్ దినదినాభివృద్ది చెంది మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆదర్శం కావాలన్నారు. మెప్మా ద్వారా పొదుపు సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారు సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తుందని హామి ఇచ్చారు. మార్చి 8 నుండి ద్వాక్రామహిళల కోసం ప్రత్యేక రుణ పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతుందని ప్రశాంతిరెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమలాకర్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, వైస్ చైర్మన్లు యరటపల్లిశివకుమార్‌రెడ్డి, పటాన్ నస్రీన్ ,టిడిపి జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, టంగుటూరు మల్లికార్జున రెడ్డి కత్తి మహేష్, తాళ్ళ నరసింహస్వామి ,మైనార్టీ నాయకులు సుభానీ, మెప్మా అధికారులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్దాయిలో షూటింగ్ బాలు పోటీలో 3 వ స్దానం

### సాధించిన సంగం బిసి బాలికల వసతి గృహం బాలికలు



**సంగం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** సంగం బిసి బాలిక వసతి గృహం లో 9వ తరగతి చదువుతున్న విద్యార్దినులు బి అర్చన, కె అపర్ణ, ఎం.అపర్ణ మండల స్దాయిలో జరిగిన షూటింగ్ బాల్ నందు సెలెక్టు అయి రాష్ట్ర స్దాయిలో పోటీలలో 3 వ స్దానం సాధించి నట్లు బిసి సంక్షేమాధికారి ఎం.మల్లేశ్వరీ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం డివిఎస్ఆర్ హైస్కూల్‌లో జరిగిన సెలక్షన్లలో బిసి బాలికల వసతి గృహం విద్యార్దులు ఎంపికాడం జరిగిందిన తరువాత రాష్ట్రస్దాయిలో పల్నాడు జిల్లాలోని సత్తినపల్లి,గుడిపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆడి రాష్ట్రస్దాయి జూనియర్స్‌లో బాలికల విభాగం నుండి 3 వ స్దానం సాధించినట్లు తెలిపారు.ఈ సందర్బంగా విద్యార్దినులను ఆమె అభినందించారు.

## మద్యం షాపులు వేళలు తప్పక పాటించాలి



**కోవూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మద్యం షాపుల యాజమానులు ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శంకరయ్య అన్నారు. కోవూరులోని ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం నాలుగు మండలాలకు సంబంధించిన మద్యం షాపుల యాజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాపులో మద్యం అమ్మకాలు విషయంలో పారదర్శకత పాటించాలన్నారు. ఎంఆర్‌పీకే విక్రయాలు సాగాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల సేల్స్‌కు అనుగుణంగా సరుకులు తెప్పించుకోవాలన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుమును సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా షాపుల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ దయా సాగర్, కోవూరు సీఐ కిషోర్, తదితరులు ఉన్నారు.

## పోతిరెడ్డిపాలెంలో విలేజ్ హెల్త్ సెంటర్లు ప్రారంభం



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గత సంవత్సరాలుగా సాగకుండా ఉన్న విలేజ్ హెల్త్ సెంటర్ పనులను ఎట్టకేలకు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల చొరవతో పనులు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు చేపడుతున్న పనులను గ్రామ దత్తత నాయకులు జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి శుక్రవారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆరోగ్య ఉపకేంద్రం కావాలన్న ప్రజల కోరిక ఎట్టకేలకు పనులు ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. 1965లో తిరుమూరు చెంచురెడ్డి దాతృత్వంతో ఈ గ్రామంలో అప్పట్లో ప్రభుత్వ హెల్త్ సెంటర్‌కు స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆ భవనం శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు వైద్య సేవలు కరువయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆరోగ్య ఉపకేంద్రం పనులు ప్రారంభం అయ్యాయన్నారు. దీనిని సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ నాగరాజు, గ్రామస్తులు ఉన్నారు.

## కావలి నియోజకవర్గ

### విస్తృత స్ధాయి సమావేశానికి తరలిరావాలి



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ విస్తృత స్తాయి సమీక్ష సమావేశానికి వేలాదిగా తరలి రావాలని నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి వైసిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 23న సోమవారం స్థానిక ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగే నియోజకవర్గ విస్తృతస్థాయి సమీక్ష సమావేశానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, ఎంపి మిథున్‌రెడ్డి, మాజీ మంత్రి, జిల్లా అద్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ అబ్జర్వర్ దనుంజయరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దామిశెట్టి సుదీర్‌నాయుడు, వైసిపి నాయకులు నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, జంపాని రాఘవులు, కుందుర్తి కామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దువ్వూరు

### ఉదయ శేఖర్ రెడ్డికి సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



**చిల్లకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** చిల్లకూరు మండలం చింతవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు ఉదయ శేఖర్ రెడ్డికి డిసెంబర్ 11వ తేదిన బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి నారాయణ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్న విషయం అందరికీ తెలిసిందే.వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గూడూరు శాసనసభ సభ్యులు పాశం సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు 1,00,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పెంచలకోన శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం మాజీ చెర్మన్ తానంకి నానాజీ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎల్ఓసి ద్వారా 2,18,000 రూపాయలును చికిత్స కోసం ఆసుపత్రి వారికి ఏర్పాటు చేశారు. శుక్రవారంప్రముఖ వ్యాపారవేత్త పెంచలకోన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ 50,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. దువ్వూరు ఉదయ శేఖర్ రెడ్డి ఆరోగ్య విషయంలో ఎమ్మెల్యే పాశం సునీల్, తానంకి నానాజీ ఎప్పటికప్పుడు హాస్పటల్ సిబ్బందిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ సహాయం కావాలన్నా ముందుండి చూసుకుంటూ వారికి చేదోడుగా నిలబడినందుకు దువ్వూరు ఉదయ శేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, చింతవరం టిడిపి నాయకులైన పసల వెంకటేశ్వర్లు, కొమారి సాయిబాబ, మేకల కిషోర్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ప్రస్తుతం దువ్వూరు ఉదయ శేఖర్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.

## మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ధ్యాన మందిరం

### విశాఖపట్నం ఏయూ క్యాంపస్ ఏర్పాటు  అక్కడే మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి నివాళి పలకనున్న కుటుంబం

### స్వర్గీయ మంత్రి మేకపాటి అకాల మరణానికి నాలుగేళ్లు!  వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు







**ఆత్మకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్ అండ్ దమ్మ భవనాన్నిఆయన కుటుంబ సభ్యులు శనివారం ఆవిష్కరించనున్నారు. మాజీ పరిశ్రమల శాఖ మంత్రి స్వర్గీయ మేకపాటి గౌతంరెడ్డి వర్ధంతి సందర్భంగా రూ.1.4కోట్లతో ఏర్పాటు చేసిన భవనం శనివారం ప్రారంభోత్సవం జరగనుంది. ఏయూలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అసెంబ్లీ మందిరం వెనుక భాగంలో నూతన మహాబోధి సొసైటీ , ఏయూ సంయుక్తంగా నిర్వహించే ఈ కేంద్రానికి మే,2023 లో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. విశాఖ నగరం మధ్యలో ప్రజలకు ఉపయుక్తంగా సువిశాల ప్రాంగణంలో మెడిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. అదే ప్రాంగణంలో మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి సతీమణి శ్రీకీర్తి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి, మేకపాటి గౌతంరెడ్డి సోదరుడు పృథ్వీ తదితర కుటుంబ సభ్యులు హాజరవుతున్నారు.

**నియోజకవర్గంలోనూ విస్తృత సేవా కార్యక్రమాలు**

కీర్తిశేషులు మేకపాటి గౌతంరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆత్మకూరు నియోజకవర్గంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వైఎస్ఆర్సీపీ శ్రేణులు, మేకపాటి గౌతంరెడ్డి అభిమానులు నివాళి అర్పించనున్నారు. ఉదయం 10.30గం.లకు ఆత్మకూరులోని ఎంజీఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాలకు పూలమాల వేసి, నివాళి పలికేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.




## ప్రసన్న పరామర్శలు



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన ఆత్మ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకుడు జెట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి మాతృమూర్తి పుష్పావతి అనారోగ్యంగా ఉండడంతో ఈ మేరకు శుక్రవారం మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మాతృమూర్తి ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, శివుని నరసింహులురెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కవరగిరి ప్రసాద్, చెంచురెడ్డి, కిషోర్‌రెడ్డి, గోవిందు, మస్తానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

- వృద్ధుడికి తీవ్రగాయాలు



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు జాతీయ రహదారి ఇనమడుగు క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లూరు వైపు నుంచి ఇనమడుగుకు ఎక్స్ ఎల్ మోటారు వాహనంలో ప్రయాణిస్తున్న తాత మనవళ్లను, అదేవైపుగా ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో ఇనమడుగు పంచాయతీ కొత్త దళితవాడకు చెందిన తురకా దశయ్యకు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనలో మనవడు మహేంద్రకు స్వల్ప గాయాలు కావడం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఈఎంటీ గౌరీ శంకర్, పైలెట్ నాగరాజులు దశయ్యకు ప్రథమ చికిత్స చేయించి అనంతరం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాల్య వివాహం అనేది సాంఘిక దురాచారం



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని, అట్లు కాక బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇనమడుగు సెక్టార్ పరిధిలోని జమ్మి పాలెం మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన ఆడపిల్లకు తరచుగా అనారోగ్య సమస్యలు ఏర్పడి రక్తహీనతతో బాధ పడే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు తమ బిడ్డకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చెంచమ్మ, అమ్మణ్ణమ్మ, ఆశా కార్యకర్త జి. శైలజ, ఆయా గాయత్రి, కిశోర బాలికలు , తల్లులు ఉన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాలు మరింత మెరుగు



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న బేసిక్ ప్రైమరీ స్కూల్‌ను శుక్రవారం పల్లిపాడు డైట్ సీనియర్ లక్చరర్ వి. రాధారాణి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే ప్రతి విద్యార్థి చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు హాజరుకావడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి సెకండరీ స్థాయి వెళ్లేటప్పటికీ వారికి తెలుగులో రాయడం, ఇంగ్లీష్ చదవడం, నాలుగు చతుర్విధ ప్రక్రియ చదివే సామర్థ్యం తప్పక ఉండాలన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలి



**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈ నెల 28వ తేది జరగనున్న సైన్స్ దినోత్సవ వేడుకలకు సంబంధించి పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకడమిక్ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోఫియా కిరణ్మయితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ సైన్స్ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అందరికీ తమ అకడమీ ద్వారా ప్రత్యేక నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

**- రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధిస్తే రూ. 5 లక్షలు**

ఈ పాఠశాలకు సంబంధించిన విద్యార్థినులు త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధిస్తే వారికి తమ ట్రస్టు ద్వారా రూ. 5 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలోని ఏ విద్యార్థి అయినా పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు ఎంతమంది సాధించినా వారికి తమ ట్రస్టు ద్వారా 2 లక్షలు నగదు ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకుని పోటీతత్వాన్ని అలవరుచుకుని ప్రధానోపాధ్యాయలు సోఫియా కిరణ్మయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు గీతా మాధురి, తదితరులు ఉన్నారు.

## ల్యాబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి





**కోవూరు ఫిబ్రవరి20ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్‌లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా ఫార్మాసిస్టులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని టీబీ, క్షయ ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్‌కు రక్త నమూనా పరీక్షలకు వస్తున్న రోగులకు సకాలంలో రిపోర్టులు అందించి వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు వస్తున్న రోగులకు సకాలంలో మెరుగైన సేవలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. రోగులకు సంతృప్తి కరమైన సేవలను అందిస్తేనే వారు ఈ కేంద్రం గురించి మరొకరికి చెప్పే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన ప్రతి రోగికి తప్పనిసరిగా గళ్ల పరీక్షలు చేసేలా వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం క్షయ వ్యాధి దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. దీనిని సంబంధించి ప్రభుత్వం ద్వారా మంచి బలవర్ధకమైన, ఖరీదైన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీ, డాక్టర్ మైనుద్దీన్, తదితరులతో ప్రత్యేకంగా పలు విషయాలపై చర్చించారు.

## సకాలంలో పంచాయితీ పన్నులు చెల్లించాలి



**రాపూరు,ఫిబ్రవరి20ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రజలు సకాలంలో పంచాయితీలకు చెల్లించాల్సిన ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులు సకాలంలో చెల్లించి పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య కోరారు. శుక్రవారం ఆయన రాపూరులో పంచాయితీలో జరుగుతున్న ప్రత్యేక పన్ను వసూళ్ళ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరములుగా పన్ను చెల్లించకుండా వున్న సినిమా థియోటర్ యాజమాన్యంతో మాట్లాడి రెండు రోజులుగా పంచాయితీకి చెల్లించాల్సిన పన్నును చెల్లించాలని కోరారు. అనంతరం ఆయన పలు వార్డులలో పంచాయితీ సిబ్బందితో వెళ్లి ఇంటి పన్ను చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి పన్నుల వసూళ్ళపై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలో ఇంటి పన్నుల వసూళ్ళకు సంబంధించి మూడు బృందాలుగా అధికారులను పన్నుల వసూళ్ళకు నియమించినట్లు తెలిపారు. ఈయన వెంట రాపూరు పంచాయితీ ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆట్ల బాలకృష్ణా రెడ్డి, సంక్రాంతిపల్లి పంచాయితీ కార్యదర్శి ఆట్ల కవిత,బిల్‌కలెక్టర్ అమరవాణి,సిబ్బంది శివయ్య,వెంకయ్య తదితరులున్నారు.

## సుముహూర్తాలకు హాజరైన బొల్లినేని



**కలిగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పెండ్లి ముహూర్తాలు ప్రారంభం కావడంతో నాయకుల అడావుడిలు కూడా ప్రారంభమైనాయి. ఉదయగిరి మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్య క్షులు బొల్లి నేని వెంకట రామారావు శుక్రవారం నియోజకవర్గంలో జరుగుతున్న పెండ్లి ముహూర్తాలకు హాజరైన వదువులను ఆశీర్వదించే క్రమంలో నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. శుక్రవారం కొండాపురం మండల టియన్‌ఎప్ మాజీ అధ్యక్షులు గూడాల మనోహార్ వివాహ మహోత్సవంలో బాగంగా నిర్వహించిన నలుగు కార్యక్రమంలో బొల్లినేని హాజరైనారు. నూతన వరుడుకు ఆశీర్వదించి తారి కుటుంభంతో ఆనందాలు పంచ ఎకున్నారు. ఈకార్యక్రమంలోనాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం మీడియాప్రతినిదులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు హెరిటేజి సంస్థపై మోపిన ఆరోపణలను తీవ్రంగా ఖండిం చారు. ముఖ్య మంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుంటే వైసిపి నాయకులు చంద్రబాబును కించ పరిచేవిదంగా హెరిటేజి సంస్థపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు.

## అన్నదానం ఒక పూట ఆకలిని తీరిస్తే రక్తదానం జీవితాన్ని ప్రసాదిస్తుంది

- దాసరి రాజేంద్రప్రసాద్




**నెల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త-వైద్యం :** రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ స్పాస్టిక్ సెంటర్ కోఆర్డినేటర్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన నెల్లూరులోని రెడ్ క్రాస్ రక్తనిధిలో 56వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం ఒక పూట ఆకలిని తీరిస్తే రక్తదానం జీవితాన్నే ప్రసాదిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని, ఒకరు చేసే రక్తదానంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. కృత్రిమంగా రక్తాన్ని తయారు చేయలేమని అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానంపై అవగాహన ఉన్న వారంతా తమ కుటుంబ సభ్యులు, బంధువులను, స్నేహితులను రక్తదానం పట్ల ప్రోత్సహించాలని కోరారు. రక్తం యొక్క ఆవశ్యకత, రక్తదానం చేస్తే కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు కోఆర్డినేటర్ బయ్యా ప్రసాద్ రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందించారు. రెడ్ క్రాస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీకి బెంచీలు వితరణ



**ఉదయగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోనే అల్తురు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి శుక్రవారం రోజు దార్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు బెంచీలు వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాంజలి లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల నందు నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పన శుక్రవారం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి. శ్రీనివాసులు, సీతారాంపురం మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి ఏఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఉదయగిరి నందు జరుగుతున్న విద్యాంజలి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఏఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ అవసరాలను గుర్తించి లక్ష 20వేల రూపాయల విలువ కలిగిన విద్యార్థుల బెంచీలను అందజేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సయ్యద్ రోజ్దార్ మన్సూర్ హుస్సేన్ తమ్ముడు విదేశాలలో ఉంటున్న సయ్యద్ రోజ్దార్ అస్లాం రోజ్దార్ చారిటబుల్ ట్రస్టు తరుపున 1,20,000 విలువ కలిగిన బెంచీలను అందజేయడం చాలా గొప్ప విషయమని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు/ రోజ్దార్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు సయ్యద్ రోజ్దార్ మన్సూర్ హుస్సేన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు సరికావు



**వింజమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను లక్ష్యంగా చేసుకుని సాక్షి మీడియా, వైసీపీ వర్గాలు చేస్తున్న ఆరోపణలు సరైనవి కాదని అందుకే వారు చేస్తున్న దుష్ప్రచారంపై హెరిటేజ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. కొండాపురం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు, సంబంధిత ప్రచారాన్ని ఫేక్ ప్రచారం అని గుర్తించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వార్తలు, సోషల్ మీడియా పోస్టుల లింకులను 24గంటల్లోగా తొలగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఒక ప్రముఖ సంస్థపై ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు. వైసీపీ నేతలు హెరిటేజ్ ఫుడ్స్ పేరును ఉపయోగించి రాజకీయ లాభం కోసం ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేయడం భావ్యం కాదని విమర్శించారు. సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధాకరమని, ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కోర్టు ఆదేశాలను గౌరవించి వెంటనే సంబంధిత వార్తలు, పోస్టులు తొలగించాలని ఆయన కోరారు. హెరిటేజ్ ఫుడ్స్ వంటి సంస్థలు రైతులతో అనుసంధానంగా పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నాయని, వాటిపై రాజకీయ ఆరోపణలు చేయడం విచారకరమని బొల్లినేని వెంకట రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు చెరుకూరి వెంకటాద్రి, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, మెట్టుకూరి అమరజీవి, చెరుకూరి నవీన్, చెరుకూరి శేషయ్య, పదర్ల తిమోతి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు రోలరు ఢీకోని వ్యక్తికి గాయాలు



**రాపూరు,ఫిబ్రవరి20ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని కోయ్యలమిల్లు వద్ద శుక్రవారం రోడ్డు రోలరు బైక్‌ను ఢీ కోనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. రాపూరుకు చెందిన సచ్చాల వెంకటేశ్వర్లు కోటూరుపాడు రోడ్డు నుండి రాపూరుకు వస్తుండగా జాతియ రహదారి పనులలో బాగంగా నూతనంగా వేస్తున్న రోడ్డు నిర్మాణంలో రోడ్డును తొక్కుతున్న రోలరు ఢీ కోనడంతో బైక్‌పై వున్న వెంకటేశ్వర్లుకు గాయాల య్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం క్షతగాత్రుని రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## గూడూరును జిల్లా చేసే వరకు పోరాటం ఆగదు



**గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గూడూరును జిల్లా చేయాలని గత 77 రోజులుగా గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు గూడూరు ప్రజలు తండోపతండాలుగా వచ్చి సంఘీభావం తెలిపారు. మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక ముందు మన శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాక అన్ని వర్గాల ప్రజలు కూడా ముందుకొచ్చి తమ మద్దతు తెలిపారు. వీళ్లంతా కలిసికట్టుగా ముందుకొచ్చి మద్దతు తెలియజేయడం మూలంగా మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులైన చంద్రబాబు నాయుడు మీరు వెంటనే అసెంబ్లీలో మా గూడూరును జిల్లా చేయండి. మన గూడూరు జిల్లా కావాలి అని పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల్ నాయుడు, యారం వెంకట సుబ్బయ్య, మంజులమ్మ, ఉప్పు రాము, కనకలూరు శేఖర్, చిరంజీవి, ఎల్లసిరి సుబ్బారెడ్డి, అళగర్, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రోబోటిక్స్ పోటీల్లో జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటిచెప్పారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు తమిళనాడులోని ఈ రోడ్లో ఉన్న కొంగు ఇంజనీరింగ్ కాలేజ్‌లో నిర్వహించిన రోబోటిక్స్ క్లబ్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. రోబోటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోబో రేస్, రోబో సుమో పోటీల్లో గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ప్రథమ బహుమతి 5,000 నగదు బహుమతిని ద్వితీయ బహుమతి 1,500 నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విశ్వక్ సేన రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రోబోటిక్స్ రంగాలలో విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఇలాంటి మరెన్నో పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని అభినందించారు. మేనేజ్మెంట్ సెక్రటరీ వై. వినయ్ కుమార్, డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. పి. వెంకటేశ్వర రావు ఏఓ కొండారెడ్డి మరియు అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## 22న వరిగొండలో జంగమ వనభోజన మహోత్సవం



**నెల్లూరు,ఫిబ్రవరి20 ప్రభాతవార్త విద్య :** 22న తోలపల్లిగూడూరు మండలం వరిగొండ గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో జిల్లా జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టనున్నామని వనభోజన మహోత్సవ గౌరవాధ్యక్షులు గంధవల్ల దశరథరామయ్య, కమిటీ జిల్లా చైర్మన్ , 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, జిల్లా కార్యదర్శి పంచాక్షరి మలయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మూలాపేటలోని వీరశైవ కళ్యాణపండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వనభోజన వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు గోపూజ, పరమశివుని అభిషేకం, అనంతరం ఎస్ఎస్ గ్లోబల్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత మెడికల్ క్యాంప్, చాగణం లలితమ్మ భాస్కరరావు మోమోరియల్ ట్రస్టు ఎండీ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఉచిత ల్యాబ్, రక్తపరీక్షలు చేయటం జరుగుతుందన్నారు. అలాగే 11 గంటలకి శ్రీ పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, అనంతరం కమిటీ పరిచయ వేదిక, దాతలకు సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1 నుండి రెండు వరకు వనభోజన మహోత్సవం, 3 గంటలకి వివాహ పరిచయ వేదిక, 3నుండి 4 వరకు లక్కీ డిప్ చిన్నారులకు బహుమతుల ప్రదానోత్సవ వేడుకలను వేడుకగా జరుపనున్నామని, జిల్లాలోని అందరూ జంగమ కులస్తులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఐక్యతను చాటిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కల్పం రమేష్, ఉద్దండి అమరలింగం, వీరశైవ కళ్యాణమండపం చైర్మన్ పూల శీనయ్య, కమిటి సహ అధ్యక్షులు ముత్యాల పిచ్చయ్య, పుల్లూరు వెంకటకృష్ణ, యాగంటి వెంకట సునీల్, తెనాలిశ్రీ హరి, గంధవల్ల ఉమాశంకర్, సర్వేపల్లి నాగరాజు, పుల్లూరు ప్రసాద్, పంచాక్షరి మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీచేసిన డైట్ లెక్చరర్



**జలదంకి, ఫి బ్రవరి20, ప్రభాతవార్త:** జలదంకి మండలం జమ్మలపాళెం ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం డైట్ లెక్చరర్ ఎం పద్మజ సందర్శించింది. ఈ సందర్భంగ విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించింది. వారి అభ్యసన సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. పిల్లలు చక్కగ చదువుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని సూసించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పదకాన్ని పరిశీలిం చింది. ఈసందర్భంగ నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి జయసుద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొంగటి రఘునాథరెడ్డిని పరామర్శించిన బొల్లినేని



**వింజమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు శుక్రవారం వింజమూరులో మండల టీడీపీ మాజీ అధ్యక్షులు గొంగటి రఘునాథరెడ్డిని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని బొల్లినేని విచారించారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ రఘునాథరెడ్డి త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, అవసరమైతే తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల వినతులకు తక్షణ స్పందన

## అధికారులతో సమన్వయంతో సమస్యల పరిష్కారం



**నెల్లూరు రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నెల్లూరు రూరల్ ప్రజలకు ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు Nara Chandrababu Naidu, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు Nara Lokesh ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నిర్విరామంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు చేపడుతున్నామని, పరిష్కారం అయ్యే ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన వినతుల ఆధారంగా ఇప్పటికే రూ. 27 కోట్ల వ్యయంతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతున్నాయని, త్వరలోనే వాటిని ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మదపర్తి శ్రీనివాసులు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఎల్.పి. కృష్ణ రెడ్డి, ఖాదర్ భాష, ఏఎంసీ డైరెక్టర్ భీమాతాటి సుధాకర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు తోట శోభా రాణి, టిడిపి నాయకులు అజయ్, కటకం చైతన్య, రియాజ్, రాఘవ, సతీష్, రూపక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులపై దుర్భాషలాడుతున్న సిఐ పై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.షాన్వాజ్ డిమాండ్



**నెల్లూరు,ఫిబ్రవరి20 ప్రభాతవార్త విద్య :** న్యాయం కోసం పోలీసుస్టేషన్‌కు వచ్చిన అర్జీదారులను దుర్భాషలాడుతూ, దురుసుగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న నెల్లూరు వేదాయపాలెం పోలీసుస్టేషన్ సిఐ శ్రీనివాస రావుపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ .షాన్వాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని స్థానిక సంతపేటలోని సిపిఐ జిల్లా ప్రధాన కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిజిఆర్ ఎస్‌అర్జీతో బాధితులో పాటూ కలిసి వేదాయపాలెం పోలీసుస్టేషన్ కు వెల్లిన తమపై సిఐ దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడారాడని, తాను ముస్లీం కాకుండా హిందువు అయి వుంటే బూటు కాలితో తన్నేవాడినని అసభ్యంగా మాట్లాడారన్నారు. ఓ జాతీయపార్టీ ప్రతి నిధిని అయిన తననే ఇల్లా మాట్లాడిన సిఐ సాధారణ ప్రజలపై ఇంకెలా ప్రవర్తిస్తారో అర్ధమౌతుందన్నారు. బార్యాభర్తల గోడలో తాను బాధితుల పక్షాన స్టేషన్‌కు వెల్లానని, బాధితులను సిఐ దుర్భాషలాడుతుంటే శాంతంగా ఉండమన్న పాపానికి తనను సైతం ఆ సిఐ ఇష్టమెచ్చినట్లు మాట్లాడుతూ తమ మతాన్ని గుర్తించి మాట్లాడారనిఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రెండ్లీ పోలీసు అన్న పదానికి ఇటువంటి వారి చేష్టలతో నష్టం కలుగుతుందని, బాధితులు కూడా ఈ వేదాయపాలెం స్టేషన్‌కు రావాలంటేనే భయపడుతున్నారని ఆరోపించారు. వెంటనే ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణచేపట్టి చర్యలు తీసుకోవాలని లేకుండా తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు షేక్.నూర్జహాన్, పి.సుభాన్, నజీరున్నీసా, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.లీలామోహన్, నందిపోగు రమణయ్య, సిపిఐ నాయకులు సిరాజ్, ఏఐటియూసీ నాయకులు ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ పార్మర్ మరమ్మత్తులు



**బుచ్చి ఫిబ్రవరి 20ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డి పాళెంలోని స్మశానం పక్కనే వున్న ట్రాన్స్ ఫార్మర్ ఎస్ 22 ,100 కెవిఎ డిటిఆర్ మరమ్మత్తులకు గురైంది. విషయం తెలిసిన వెంటనే టౌన్ ఏఇ మనోహర్ నేతృ త్వంలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేశారు. ఈకార్య క్రమంలో లైన్ ఇనస్పెక్టర్ రమణారెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ పెంచ లయ్య, అసిస్టెంట్ లైన్‌మెన్ వేణుగోపాల్ తదితరులున్నారు.

## కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఆధార్ సేవలు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో నెల్లూరులోని కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీలకు ఆధార్ సేవలు ఉచితంగా అందజేశారు. కోవూరు మండలం లోని పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన,చంబేటి సుబ్బమ్మకి గత ఏడు సంవత్సరాల నుండి ఆధార్ కార్డు లేక ప్రభుత్వ పథకాలు నోచుకోక పోతున్న నేపథ్యంలో సుబ్బమ్మకు నూతనంగా ఆధార్ కార్డు అందజేశారు. కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న ఆధార్ కేంద్రానికి ఎస్సీ, ఎస్టీలు వచ్చి ఆధార్ సేవలు పొందాలని సెంటర్ ఆపరేటర్ సల్మాన్ ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలు ఈ అవకాశాన్ని ఎక్సల్ ఐటీ సొల్యూషన్ టీమ్ ఆపరేటర్ షైక్ సల్మాన్ సూపర్ వైజర్ స్. మహేష్ కలెక్టర్ ఆఫీస్ ఐటీడీఏ ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం



**పొదలకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పొదలకూర్ మండల పరిధిలోని అయ్యగారిపల్లి, తాటిపర్తి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ ఆధ్వర్యంలో రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు స్పెషల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి కల్గిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలని భవిష్యత్‌లో వ్యవసాయ శాఖ సంబంధించిన అన్నదాత సుఖీభవా, ప్రధానమంత్రి కిసాన్, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ మరియు బ్యాంక్ లోన్లు రైతు విశిష్ట గుర్తింపు ఉన్న రైతులకు మాత్రమే అన్ని వ్యవసాయ శాఖ పథకాలకు అర్హులు .కనుక అందరూ రైతులు ఈ నెల 25వ తేదీ లోపు మీ వ్యవసాయ భూమి పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి త్వరగా నమోదు చేసుకోవాలి అని రైతులకు వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రాజ మోహన్ రెడ్డి, వీఏఎలు గోవర్దన్, శివారెడ్డి, ఇంద్రజ, ప్రతాప్, అనిల్, అయ్యగారిపాలెం సర్పంచ్, కందే వసంతమ్మ, కందే నరసయ్య, రైతు తదితరులు పాల్గొన్నారు.

## జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయి వక్త పోటీలు



**మర్రిపాడు, ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**మండల కేంద్రమైన మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జనవి జ్ఞానవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వక్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిలకపాడు, మర్రిపాడు, పొంగూరు, కస్తూరిభాగాంధీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో చిలకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన సురేంద్ర మొదటిబహుమతిని సాధించారు. ద్వితీయ బహుమతిని అదే పాఠశాలకు చెందిన హర్షవర్దన్, తృతీయ బహుమతిని మర్రిపాడు ఉన్నతపాఠశాలకు చెందిన లాస్యలు సాధించారు. వీరికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కొక్కంటి పోలయ్య, మర్రిపాడు మండల అధ్యక్షుడు ఎం.వి.సుబ్బారెడ్డి, ఉపాధ్య క్షుడు కుంభగిరి వేణుగోపాల్, సీతారామపురం మండల అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు బహుమతులను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ మెమొంటోలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే జనవిజ్ఞానవేదిక ఈకార్యక్రమాన్ని చేపట్టారని జెవివి సభ్యులు తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన ముగ్గురు విజేతలు జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడీని కలిగి ఉండాలి



**దగదర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** దగదర్తి మండలం పెదపుతేడు గ్రామంలో పంట నమోదు కార్యక్రమంను సీహెచ్ నాగరాజు సహాయ వ్యవసాయ సంచాలకులు కావలి వారు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపుతేడు రెవెన్యూ పరిధి లోని పంట పొలాల్లో పంట నమోదు కార్యక్రమంను పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ పంట పెట్టిన ప్రతి రైతు పంట నమోదు కార్యక్రమంలో నమోదవ్వాలని తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పంట అమ్ముకోవచ్చని అదే విధంగా ప్రభుత్వం ద్వారా లభించే ఇన్పుట్ సబ్సిడీ, ఇతర ప్రభుత్వ పథకాలన్నిటికి అర్హులవుతారని తెలియజేశారు. ఫిబ్రవరి నెల 25వ తేదీ వరకు పంట నమోదు కార్యక్రమం ఉంటుందని కాబట్టి ప్రతి రైతు ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామంలో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఖచ్చితంగా ఫార్మర్ ఐడీని కలిగి ఉండాలని తద్వారా వ్యవసాయ శాఖకు ఆయా రైతులు అనుసంధానమై ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి దగదర్తి, పెంచలరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ఈదల మాలవ్యరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మిక నేత గురిజాల క్రిష్ణారావు నేత్రదానం



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసి నాయకుడిగా మూడు దశాబ్దాల పాటు పనిచేసి, ప్రస్తుతం విశ్రాంత ఆర్టీసి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రముఖ కార్మిక నేత గురిజాల క్రిష్ణారావు(72) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందారు. ఆయన కుమార్తెలు ఎం.రాణి సంయుక్త ఏ.మాదురి రెడ్‌క్రాస్ జీవిత సభ్యుడు వేమిరెడ్డి శరత్‌కుమార్‌రెడ్డిని సంప్రదించి నేత్రదానంకు అంగీకారం తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి ఏత్రదానంకు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిసుట గద్దె సునీల్‌కుమార్ కార్నియాలను సేకరించారు. నేత్రదాత కుటుంబసభ్యులకు కలికి శ్రీహరిరెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కావలి రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.యురవిప్రకాష్, కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగా కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 168వ నేత్రదానమని తెలిపారు.

## ఘనంగా నేదురుమల్లి జయంతి వేడుకలు



**కోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 91వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నేదురుమల్లి ఫౌండేషన్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు నేదురుమల్లి గౌతమ్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జనార్ధన్‌రెడ్డి ఆశయాలను కొనసాగించడంలో భాగంగా ఆయన జయంతి నాడు ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం రామ్‌కుమార్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్, నోవా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, గూడూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది, మెడిపల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది కలిసి దాతల నుంచి 682 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, మేనేజర్ రామకృష్ణారెడ్డి, కోడూరు మీరారెడ్డి, కోడూరు కల్పలత, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, కొడవలూరు భక్తవత్సలరెడ్డి, ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాస్ హేచరీపై అబద్ధపు ప్రచారం



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలోని మాస్ హేచరీ యాజమాన్యం, గ్రామస్తులు సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మాస్ సంస్థ ద్వారా వేలా దిమంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. దాదాపు 1500 మందికి పైగా కార్మికులు ఈ కంపెనీ ద్వారా నిరుపేదలు జీవనోపాధి సాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సంస్థ సహకారం అందిస్తోందని వెల్లడించారు. ఇటీవల కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కంపెనీ నిర్మించుకున్న తాత్కాలిక కట్టడాలపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కట్టడాల వల్ల గ్రామస్తులకు గానీ, గ్రామ పంచాయతీకి గానీ ఎలాంటి ఇబ్బందులు కలగలేదని స్పష్టం చేశారు. ఉపాధి కల్పిస్తున్న సంస్థపై విషప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. అనంతరం సంస్థ జనరల్ మేనేజర్ సుధీర్ మాట్లాడుతూ తాత్కాలిక అవసరాల దృష్ట్యా మాత్రమే ఈ కట్టడాలు నిర్మించుకున్నామని తెలిపారు. పంచాయతీ అనుమతులతో, గ్రామస్తుల సహకారంతో సంస్థను ముందుకు తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వెంకన్నపాలెం గ్రామస్తులు, సంస్థ కార్మికులు, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతులందరికీ అందాలి

– కలెక్టరేట్ ఎదుట 30 గంటల దీక్ష కార్యక్రమం – కౌలు రైతు సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు రైతులందరికీ ఇవ్వాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట 30 గంటల దీక్షలను కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం కౌలు రైతుల ఎడల దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. మేము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు మేలు చేకూరేటట్లు సిసిఆర్ చట్టాన్ని సవరిస్తామని తెలిపారు. కులాలతో సంబంధం లేకుండా ప్రతి పేద భూమిలేని కౌలు రైతుకు 20వేల రూపాయలు అన్నదాత సుఖీభవ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టారన్నారు. రెండు సంవత్సరాల కాలం గడిచిందన్నారు. కౌలు రైతుల సంక్షేమం కోసం పాత చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తీసుకు రాకుండా కౌలు రైతులను కూటమి ప్రభుత్వం దగా చేసిందని అన్నారు. పంట రుణాలు ఇవ్వడంలోనూ, పంటలు పోయిన సందర్భంగా నష్ట పరిహారం ఇప్పించడంలోనూ నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కౌలు రైతులను నట్టేట ముంచిందన్నారు. ఉచిత పంటల భీమా స్థానే రైతుల భాగస్వామ్యంతో పంటల భీమా ప్రవేశపెట్టి రైతులకు భారం వేసిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా కౌలు రైతుల సంక్షేమం కోసం, వ్యవసాయానికి తగినంత కేటాయింపులు లేవన్నారు గత బడ్జెట్లో అన్నదాత సుఖీభవ కోసం 9900 కోట్లు కేటాయించిన ప్రభుత్వం నేడు 6000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం అంటే రానున్న కాలంలో గత సంవత్సరం ఇచ్చిన వారికి కూడా అన్నదాత సుఖీభవ అందదు అని అన్నారు అట్లాగే కేంద్ర ప్రభుత్వం యూరియా బస్తాకి 800 రూపాయలు నగదు ఇస్తామనేదానికి ఆశపడి యూరియా దిగుమతి తగ్గించుకున్నారని ఫలితంగా రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నీటి ప్రాజెక్టులకు కూడా తగిన స్థాయిలో కేటాయింపులు లేవన్నారు. కొద్ది కేటాయింపులతోనే పూర్తయ్యే చిన్ననీటి ప్రాజెక్టుల విషయంలో అశ్రద్ధ వహించి కమిషన్లు వచ్చే భారీ ప్రాజెక్టులకు ప్రణాళికలు వేయటం సరైంది కాదన్నారు.

## డిఆర్‌డిఎ సహకారంతో పొదుపు మహిళకు చేయూత



**సీతారామపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** జిల్లా డిఆర్‌డిఎ వెలుగు శాఖ సహకారంతో సీతారామపు రంలోని కురువ వీధికి చెందిన డ్వాక్రామహిళ బండి గురుబారతి కుటుంబాన్ని ఆర్థికంగా బలపరిచేందుకు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు సలహా మేరకు శుక్రవారంసీతారామపురం బస్టాండ్ సెంటర్ వద్ద డిఆర్‌డిఎ వెలుగు సంస్థ ద్వారా ఎగ్‌కార్టు స్టాల్‌ను మండల నాయకుల చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. డిఆర్‌డిఎ వెలుగు ద్వారా సుమారు 50 వేల రూపాయాలతో ఎగ్‌స్టాల్‌ను ప్రభుత్వం లబ్దిదారులకు పూర్తిగా ఉచితంగా అందించందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మా భూమిని లాక్కుని మా కడుపు కొట్టొద్దు




**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** రెక్కాడితేకాని డొక్కాడని మా బ్రతుకులపై జలదంకి మండలం రామార్వాదు గ్రామ సర్పంచ్ భర్త ఉన్నం రవీంద్రబాబు ఆధ్వర్యంలో మా పొలంలో జమాయిల్ మొక్కలను జేసిబితో తొలగించి మా భూమిని లాక్కునే ప్రయత్నవం చేస్తున్నారని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని జలదంకి రామార్వాదు గ్రామానికి చెందిన రైతు మారినేని వెంకటేశ్వర్లు, వరలక్ష్మి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జర్నలిస్టు క్లబ్ నందు శుక్రవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ముప్పై ఏళ్ళుగా అదే గ్రామంలో ఉంటున్నామని మాకు సెంటు భూమి లేదని, ఉండడానికి ఇల్లు కూడా లేదని రెక్కాడితే కాని డొక్కాడని మా బతుకులకు 50సెంట్లు భూమే ఆదారం అన్నారు. మా భూమిలో వేసుకొన్న జమాయిల్ మొక్కలను మా గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త ఉన్నం రవీంద్ర బాబు ఆధ్వర్యంలో కడియాల వినోద్‌కుమార్, ఉమామహేశ్వర్‌రావు మాదాల మురళీక్రిష్ణ కడియాల కిరణ్‌కుమార్‌లు కలసి జేసిబితో తోక్కించేశారన్నారు. ఈ విషయంపై వారిని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని తెలిపారు. మాకు ఉన్న ఏకైక ఆదారం 50సెంట్లు అని పేర్కొన్నారు. అదికూడా పెత్తదార్లు లాక్కుంటే మేమెలా బతకాలని పేర్కొన్నారు. పై వారి నుంచి మాకు ప్రాణహాని ఉందని కన్నీరుమున్నిరయ్యారు. పేదలైన తమపై జరుగుతున్న ఈ అన్యాయంపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని దంపతులు వేడుకొంటున్నారు.

## కృష్ణపట్నంలో మెగా ఉచిత వైద్య శిబిరం




**ముత్తుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో 210 మందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు సూచించిన ప్రకారం ఉచితంగా మందులు అందజేసారు. కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ కుటుంబాల కోసం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్స్ నుండి స్పెసిలిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, గైనకాలజిస్ట్, డాక్టర్ భరత్ వ్యాస్, పిల్లల వైద్యుడు, అదానీ ఫౌండేషన్ డాక్టర్ సిహెచ్ సుహర్షన్ రెడ్డి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా రోగులను పరీక్షించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామస్తులు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వసతి ఎలాగుంది.. భోజనం బాగుందా..

– సంక్షేమ గృహాలపై ఐవిఆర్‌ఎస్ సర్వే



**కోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** సంక్షేమ వసతిగృహాల నిర్వహణ మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వసతిగృహాల్లోని సంక్షేమ అధికారుల పనితీరు, ఆహార పట్టిక అమలు, మౌలిక వసతులు తదితర అంశాలపై నిఘా పెట్టింది. ఈ మేరకు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవిఆర్‌ఎస్) ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. కోట బిసి వసతిగృహంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూ 88.89 శాతం, వార్డెన్ పనితీరు 75 శాతం, తాగునీరు 81.82 శాతంను 28 విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఐవిఆర్‌ఎస్ సేకరించింది. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా కోట బిసి వసతిగృహం మూడవ స్థానం దక్కించుకుంది. బిసి వసతిగృహం వార్డెన్ ఎం.రాజేంద్రబాబు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి



**సైదాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్ప నిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికా రిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై శుక్రవారం రైతు సేవా కేంద్రం పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఏ శ్రీదేవి మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు పొందాలంటే భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ



**కోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** కోట మండలం ఊనుగుంటపాలెం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఇఓ దారా మస్తానయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ పథకం ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత విషయంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.

## పులిహార, బాదంపాలు పంపిణి



**బుచ్చి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణా నగర్‌లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం పురస్కరించుకొని ఆంధ్రడైరీ వారు, వల్లెంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వీరం రెడ్డి వీరారెడ్డి , గణేషం నవీన్‌రెడ్డి, సంయు క్తంగా పులిహార ప్యాకిట్లు, బాదంపాలు పెద్దఎత్తున పంపిణి చేశారు. ఇలా చలివేంద్రం ఏర్పాటు చేసి స్వామి వారి కార్యక్రమంలో భక్తులకు పంచడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**బుచ్చి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం కన్నుల పండుగగా సాగగా బుచ్చిరెడ్డిపాళెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు డి.మాధవరావు, బుచ్చి మండల కమీటి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పండ్ల రసాలు భక్తులకు అందించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోవూరు నియోజకర్గం జనసేన ఇంచార్జి చప్పిడి శ్రీనివాసులురెడ్డి పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు. కోవూరు నియోజకర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండల కమీటి సభ్యులు పసుపులేటి సురేష్,సిద్దసాయి, సీనియర్ నాయకులు తుమ్మల ప్రసాద్ తదితర జనసై నికులు పాల్గోన్నారు.

## శ్రీ ప్రసన్నజనేయస్వామి వాయు ప్రతిష్ఠ భక్తి



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తోటపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వాయు ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. హరే రామ నామసంకీర్తనలు, తపేటమేళాల నాదాలు మారుమోగగా గ్రామం అంతా ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. స్వామివారి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించి, ప్రతి ఇంటి వద్ద పాలాభిషేకాలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులు సమర్పించగా, యువకులు భజనలతో భక్తిని వ్యక్తం చేశారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. స్వామివారు గ్రామంలో నిలయమూర్చడంపై భక్తులు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ ఈ సందర్భంగా ఒక విశేషాన్ని తెలియజేశారు. సుమారు నలభై సంవత్సరాల క్రితం ముంగళదొరువులో మట్టి తీయుచుండగా ఆంజనేయస్వామి విగ్రహం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆ కాలంలో తగిన సదుపాయాలు లేకపోవడంతో పెద్దలు ఆ విగ్రహాన్ని మళ్లీ దొరువులోనే ఉంచినట్టు చెప్పారు. అప్పటినుంచి చిన్న దేవాలయం నిర్మించాలని ఉన్న సంకల్పం ఇప్పుడు సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పుణ్యకార్యంలో సహకరించిన గ్రామస్థులు, స్నేహితులు, బంధువులందరికీ విగ్రహ నిర్మాణ దాత కోసూరు నారాయణ కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నన్ను తమ ఇంటి మనిషిలా ఆదరించిన తోటపల్లి గ్రామ ప్రజలకు పాదాభివందనం అని భావోద్వేగంతో పేర్కొన్నారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యాలు వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.

## రాత్రికి రాత్రే పారుదల తంబల తొలగింపు



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మండలంలోని కోడూరు పంచాయతీలో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పారుదల కాలువ తంబలను కొందరు వ్యక్తులు రాత్రి వేళలో జెసిబి సహాయంతో అక్రమంగా తొలగించడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆ కాలువ కింద సాగు చేస్తున్న రైతులు అత్యవసరంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ గోడును వెల్లగక్కారు. సుమారు 150 ఎకరాల వ్యవసాయ భూమికి ఈ కాలువ ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, ప్రస్తుతం పంటలు కోత దశలో ఉన్న కీలక సమయంలో తంబలను తొలగించడం వల్ల నీటి ప్రవాహం అసమతుల్యంగా మారి పైరులు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు పూర్తయ్యాక పెద్ద తంబలు ఏర్పాటు చేస్తామని ముందుగా హామీ ఇచ్చినప్పటికీ, ఎలాంటి సమాచారం లేకుండా రాత్రికి రాత్రే దౌర్జన్యంగా తంబలు తొలగించడం రైతులపై నేరుగా దాడి చేసినట్టేనని మండిపడ్డారు. గతంలో ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని పరిశీలించినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై కూడా వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తంబలను పునరుద్ధరించి పంటలను రక్షించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వ్యాసరచన పోటీలను నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈనెల 28వరకు జరిగే సైన్స్ వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు శుక్రవారం స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడతూ మూఢ విశ్వాసాలను తొలగించి శాస్త్రీయ దృక్పదాన్ని పెంచి, పర్యవరణాన్ని పరిక్షించుకునే క్రమంలో జన విజ్ఞానవేదిక పయనం సాగిస్తుందన్నారు. రామన్ ఎఫెక్ట్ కనగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. రేపటి పౌరులైన నేటి బాలల్లో శాస్త్రీయతను పెంచే విధంగా వివిధ అంశాలను ఎంపిక చేసే, వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సి.కల్లయ్య కార్యదర్శి, సిహెచ్.శారద, అప్టోమెట్రిస్ట్ ధరణి, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.జమీర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం





**బిట్రగుంట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలుకు చెందిన స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మేజర్ పంచాయతీలోని అక్కరాజువారి కండ్రిక గ్రామంలో స్వర్గీయ అమరా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ట్రస్టీలు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు నూతనంగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. నూతన విగ్రహాలకు, ధ్వజస్తంభంకు పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆగమ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. స్వర్గీయ అమర చారిటబుల్ ట్రస్ట్ నియోజకవర్గంలో సొంత నిధులతో కోట్లాది రూపాయలతో ఆధ్యాత్మిక, విద్య, వైద్య కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. తాము పుట్టిన జన్మభూమి పై మమకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ ప్రజల మనసులను చూరగొన్నారు అని చెప్పారు . ట్రస్టు సేవా కార్యక్రమాల్లో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21 శనివారం కూడా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన లక్ష్మీ మ్మ కృష్ణ కళ్యాణమండపం కూడా ప్రారంభించుకోపోవడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బచ్చు కృష్ణ కుమార్,సంధ్య దంపతులను ఆయన అభినందించారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండబిట్రగుంట లో

## నూతన రథశాల కళ్యాణమండపం ప్రారంభోత్సం

**బిట్రగుంట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం నూతనంగా నిర్మించిన శ్రీవారి రథశాల, స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు నిర్మించిన లక్ష్మీ మ్మ, కృష్ణ కళ్యాణమండపం ను ప్రారంభించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఈఓ ఆరవ రాధాకృష్ణ లు తెలిపారు. కళ్యాణమండపం ప్రారంభం అనంతరం శ్రీ ప్రసన్నుడి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం లో కావలి ఎంఎల్ఏ దగు మాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొంటారని పేర్కొన్నారు

## వేడుకగా శ్రీదేవి, భూదేవి సమేత
## శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం





**బుచ్చి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ఆపద మొక్కుల వాడా .... అనాధరక్షకా..... గోవిందా.....గోవిందా ....అంటు భక్త జనవాహిని ఆ బ్రహ్మండనాయకుని కీర్తించంగా రథోత్సవం అశేష భక్త జనవాహిని గోవింద నామస్మరణ నడుమ కన్నుల పండుగగా సాగింది. బుచ్చిరెడ్డి పాళెంలోని రామకృష్ణానగర్‌లో కొలువైవున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం వేడుకగా సాగింది. ఆలయం వద్ద నుండి బ్రహ్మండనాయకుని రథోత్సవం ఉదయం 10 గంటల నుండి అశేష భక్త జనసం దోహం గోవింద నామస్మరణ మద్య ప్రారంభం అయింది. రథోత్సవం ముందు చిన్నారుల కోలటం, భక్తుల భజనలు చేసుకుంటు స్వామి వారి రథోత్సవం సాగింది.మొదట చెన్నూరురోడ్డు మీదుగా బస్టాండ్ వరకు సాగిన రథోత్సవం ఆ తరువాత కొత్త బస్టాండ్ వరకు వెళ్ళింది, భక్తులు గుమ్మడికాయాలు ఉంచి, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున భక్తులు చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. కొంతమంది భక్తులు పులిహోర, దద్దోజనం,మజ్జిగ ప్యాకిట్లు, వాటర్ ప్యాకిట్లు అందజేశారు. సిఐ శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో ఏ ఇ మనోహర్ నేతృత్వంలోఅధికారులు సకాలంలో విద్యుత్ పునరుద్దించారు. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు.

## పూనూరు వెంకారెడ్డిని పరామర్శించిన వంటేరు



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు పూనూరు వెంకారెడ్డి ఇటీవల అనారోగ్యంతో కావలి క్రిస్టియన్ పేటలోనే వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం వారి స్వగృహానికి వెళ్ళి ఆయనను పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది. వంటేరు వెంట ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో కన్నుల పండుగగా తెప్పోత్సవం

### స్వామివారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే




**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** :కావలి పట్టణం పాతూరులోని శ్రీదుర్గా భ్రమరాంబా సమేత మల్లేశ్వ రస్వామి దేవస్థానంలో నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మద్య స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తెప్పపై విహరింపచేసి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్దలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్‌గురుకుల్ ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతూరు శివాలయం అధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ది చెందిందని, ఇలాంటి ఉత్సవాలు భక్తులలో భక్తిబావానిన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి అరవ రాధాక్రిష్ణ, పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, ఆలయ అర్చకులు స్ధానిక ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని కలిసిన దామిశెట్టి



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన దామిశెట్టి సుదీర్‌నాయుడు శుక్రవారం వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దశ్శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా సుదీర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కీలకమైన బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు నాకు అవకాశం కల్పించి నందులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి, జగనన్న ఆశయాల సాధనకు మాజీ ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బృందావనం కాలనీకి 30ఏళ్ళు పూర్తి



**కావలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ స్థాపించి 30ఏళ్ళు పూర్తయిన సందర్బంగా కాలనీవాసులు ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకోవడం జరిగింది. కాలనీలో మంగళ వాయిద్యాలతో మర్మోగగా భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు ఎమ్మెల్యేని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి కాలనీ అభివృద్దికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బృందావనం కాలనీ ఏర్పాటు చేసి 30ఏళ్ళు పూర్తి కావడం ఆనందకరంగా ఉందన్నారు.కాలనీ వ్యవస్థాపక అద్యక్షులు శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు రాజా వెంకట రమణయ్య, జలదంకి వెంకటేశ్వర్లు, బచ్చు వీరాస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధిదీపాలు



**సైదాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా నిరంతరం వీధి దీపాలు వెలుగుతూ ఉన్నాయి. విద్యుత్‌ను వృధా చేయకుండా పొదుపు చేయాల్సిన అధికారులు కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేకుండా పోతుంది. ఈ సందర్బంగా మండల పరిధిలోని తోచం గ్రామంలో ఉన్న ప్రధాన వీధుల్లో పట్టపగలే స్తంభాలకు వీధి దీపాలు వెలుగుతుండడంతో అధికారులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో అర్థమవుతుందని ప్రజల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యుత్ వృధాను అరికట్టాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తుండడంతో పగటి పూటే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ ఆదాను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ప్రస్తుత పరిస్థితుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై
## డిగ్రీ కాలేజీ విద్యార్థులకు అవగాహన: డాక్టర్ అభినయరెడ్డి




**ఉదయగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ఉదయగిరి మేకపాటి రాజమోహన్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ వైద్యరాలు డాక్టర్ అభినయ్ రెడ్డి మెదడు, వెన్నుపూస నరాల వంటి వ్యాధుల గురించి కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో ఏ వ్యాధులు ఏ విధంగా సోకుతున్నాయో ప్రజలకు తెలియ కుండానే ఉన్నాయని ఆమె తెలిపారు. ఏ అంటే హెల్త్ బి అంటే బిపి సి అండే డి అంటే దయాబెటిక్స్ అని ప్రస్తుతం మనం తీసుకునే ఆహార అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. డాక్టర్ అభినయరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాదర్‌భాషా,డిగ్రీ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌ను యూనివర్శిటీగా చేయడమే లక్ష్యం

**- కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి**



**కోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ఎన్‌బికెఆర్ విద్యాసం స్థలను యూనివర్శిటీ చేయడమే తన లక్ష్యమని కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి 91వ జయంతిని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విలేఖరులతో మాట్లాడుతూ ఎన్‌బికెఆర్ విద్యాసంస్థలకు దేశంలోనే ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. ఎన్‌బికెఆర్ విద్యాసంస్థను యూనివర్శిటీగా చేయాలన్న ఆలోచన తన తండ్రి జనార్ధన్‌రెడ్డికి ఉండేదని చెప్పారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం కొడవలూరు భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండేళ్ల పాటు ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సేవలందించారని చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నక్సలైట్లపై నిషేధం విధించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన వెంట నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## స్వర్ణ గ్రామాలు ఆకస్మికంగా తనిఖీ



**సైదాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** మండలంలోని ఊటుకూరు, తురిమెర్ల, కలిచేడు, గిద్దలూరు గ్రామంలో ఉన్న స్వర్ణ గ్రామాలను ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలను పలు రికార్డులను పరిశీలించారు. స్వర్ణ గ్రామ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అందిస్తున్న పథకాలను అర్హులైన వారికి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.యుఎఫ్ఎస్, మన మిత్ర, డిజిటల్ ఈకేవైసీ తదితర సర్వేల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

## నూతన కార్యవర్గ ఎన్నికలు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ట్రజరీ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు గురువారం విజయవాడ వేదికగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్బంగా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గంలో నెల్లూరు జిల్లా డివిజనల్ సబ్ ట్రజరీలో సహాయ ఖజానా అధికారిగా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ వహీదుద్దీన్ రహమాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏక్కవంగా ఎన్నికయ్యారు.

## అక్క రాజు వారి కండ్రికలో వైభవంగా రామాలయ ప్రారంభోత్సవం




**బిట్రగుంట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని అక్కరాజువారి కండ్రిక లో శుక్రవారం స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రామాలయాన్ని వైఖానస సాంప్రదాయం ప్రకారం వేదమంత్రాల మధ్య ప్రారంభించారు. నూతన ఆలయం లో సీతా, రామ, లక్ష్మణ విగ్రహాలు, శిఖరం, ధ్వజస్తంభం ప్రతిష్ట ను ఆగమన పండితుతులు నిర్వహించారు. ప్రవాసంద్రులు అయిన బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు తమ స్వగ్రామం అయిన అక్కరాజువారి కండ్రికలో గ్రామస్తులు కోరిక పైన ఆలయాన్ని నిర్మించారు. అనంతరం సీతారాములకు ఉభయకర్తలు, మందిర నిర్మాణ దాతలు అయిన బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు, ఎంఎల్సి బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి, బోగోలు సాయి మందిర సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధితుని పరామర్శించిన మన్నెమాలా సుకుమార్ రెడ్డి



**బిట్రగుంట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట కు చెందిన జస్టిస్ ఫ్రాన్సిస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితి లో కొట్టుమిట్టడుతు నెల్లూరులోని అపోలో ఆసుపత్రి లో చికిత్స పొందుతుందడం తెలిసిందే. చికిత్స పొందుతున్న జస్టిస్ ఫ్రాన్సిస్ ను శుక్రవారం కావలి మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాలా సుకుమార్ రెడ్డి పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుండి కాపాడాలని డాక్టర్ లను ఆయన కోరారు. తనవంతు సహాయంగా కుటుంబానికి భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన అండగా ఉంటానని భరోసాఇచ్చారు. సీనియర్ నేత గందూరి. శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## స్వీయ నిధులతో మంచినీటి సరఫర ట్యాంకర్‌ని
## ఏర్పాటుచేసిన వంటేరు



**జలదంకి,ఫ్రిబ్రవరి20,ప్రభాతవార్త** : కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి తన స్వీయ నిదులతో ఉచిత మంచినీటి సరఫర వాహనాన్ని ఏర్పాటుచే శారు.తన స్వంత పంచాయతీ ప్రజలకు సేవే పరమావదిగ కృషి సల్పుతున్న ఆయన తాజాగ ఈవాహనాన్ని శుక్రవారం ఆయన సతీమణి ఇందిర,తన య డు వంశీకృష్ణ చేతులమీదుగా ప్రారంభింపచేశాడు.తన సతీమణి ఇందిర పేరుమీద ఈఉచిత మంచినీటి వాహనాన్ని ఏర్పాటు చేయడం గమనార్హ..ఈసందర్బంగా ఆయన సేవాదృక్ పదాన్ని గూర్చి అందరు కొనియాడారు.ఈకార్యక్రమంలో పంచాయతిసర్పంచ్ సుదాకర్ వార్డు సభ్యులు,కూటమి నేతలు పాల్గొన్నారు.

## కాకాణి కి మరోసారి పోలీసులు నోటీసులు

**నెల్లూరు రూరల్, జనవరి 20, ప్రభాతవార్త** :నెల్లూరు సాయిరాంనగర్ లోని మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి నివాసానికి చేరుకుని మరోసారి నోటీసులు అందజేసిన పోలీసులు ఫిబ్రవరి 24వ తేదీ నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు హాజరు కావలసిందిగా నోటీసులు జారీ చేసిన కోవూరు పోలీసులు ఫిబ్రవరి 14వ తేదీ నాడు కోవూరు స్టేషన్ కి రావాలని నోటీసులు జారీ చేసిన పోలీసులు, అటు పిమ్మట 14వ తేదీ రావాల్సిన అవసరం లేదని, 19 తేదీ నాడు ఇంటి దగ్గరే విచారిస్తామని, రెండోసారి నోటీసులు అందజేశారు ..ఫిబ్రవరి 19 తేదీ నాడు కాకాణి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎదురుచూసినా, పోలీసులు రాకపోవడంతో తన రోజువారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మరలా పోలీసులు ఈరోజు (20 తేది) నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ కార్యాలయంకి విచారణ రావలసిందిగా నోటీసులు అందజేశారు.పోలీసులు అందజేసిన నోటీసులలో ఒకవేళ 24వ తేదీ ఏదైనా పనులు ఉంటే, మరొక తేదీ సూచించమని కాకాణి నికోరిన పోలీసులు. కాకాణి ఇప్పటికే తాను పోలీస్ కేసులకు భయపడేది లేదని, విచారణకు హాజరవుతానని, ప్రకటించిన విషయం తెలిసిందే....

## రైతులకోసం యుద్ధ ప్రాతిపదికన పైపులైన్లు ఏర్పాటు : ఎమ్మెల్యే



**మనుబోలు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మనుబోలు మండలం కాగితాలపూరు జట్ల కొండూరులో జరుగుతున్న పైపులైన్లు నిర్మాణ పనులను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈప్రాంతాలలో 4 వందల ఎకరాలు పంట సాగుకు నీటి కొరత ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పైపులైన్లు ద్వారా పంటలకు నీరు అందించే చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు కల్పతరువులా పొట్టేళ్ళు కాలువ చెక్ డ్యాం గతంలో టిడిపి హయాంలో నిర్మించామని అధి ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారని, ఈడ్యాం వలన పలు గ్రామాలలో రెండు వేల ఎకరాలు వరి రైతులతోపాటు ఆక్వా రైతులకు వరంగా మారిందన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. ఇటీవలతుఫాన్‌లో నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడితో విత్తనాలు అందించామని యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు ఎప్పుడు ఏకష్టం వచ్చిన ఆదుకునేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈకార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, వర్దినేని మస్తాన్‌నాయుడు,వెందోటి బాస్కర్‌రెడ్డి, వేడిచెర్ల వెంకటకృష్ణారెడ్డి, దినేష్‌రెడ్డి, నందగోపాల్‌రెడ్డి,మురళీనాయుడు,చిట్టిబాబు, సుధీర్‌రెడ్డి బొబ్బేపల్లి సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం తగదు



**గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, పినాకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీ స్థలాలను కట్టబెట్టడాని వ్యతిరేకిస్తూ గూడూరు డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యుత్ బస్సుల వల్ల జరిగే నష్టాలను గురించి వివరించారు. ఈ ధర్నాలో డిపో అధ్యక్ష కార్యదర్శులు సహాయ కార్యదర్శి, ప్రచార కార్యదర్శి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోచం దళిత వాడలో తాగునీటి కష్టాలు

**- పట్టించుకోని అధికారులు, పాలకులు - శిథిలం అవుతున్న తాగునీటి బోర్లు**



**సైదాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** మండల పరిధిలోని తోచం గ్రామంలోని దళిత వాడ ప్రజలు గుక్కెడు తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారు. ఈ దళిత వాడలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం ఉన్న నాలుగు బోర్లు సుమారు ఏడాది నుంచి మరమ్మత్తులకు నోచుకోక అలంకారప్రాయంగా ఉంటూ పూర్తి స్థాయిలో శిధిలమై నిరూపయోగంగా ఉండడంతో ఆ దళిత ప్రజలు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో సుమారు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి కృష్ణారెడ్డిపల్లి గ్రామ సమీపాన ఉన్న మహావిష్ణువు ఆలయం నుంచి తాగునీరు తెచ్చుకుని దాహార్తిని తీర్చుకునే పరిస్థితి నెలకొంది. తోచం గ్రామంలో సుమారు 45 దళిత కుటుంబాలు నివసిస్తున్నారు. అయితే వీరి దాహార్తిని తీర్చేందుకు గతంలో అధికారులు నాలుగు బోర్లను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన ఈ నాలుగు బోర్లు సుమారు సంవత్సరం పైనుంచి నిరూపయోగంగా ఉన్నాయి. దీంతో తాగునీటి ఎద్దడి తీర్చాలని దళిత ప్రజలు అధికారులకు, పాలకులకు ఎన్నో సార్లు విన్నవించుకున్నారు. అయినా ఎవ్వరు పట్టించుకోకపోవడంతో తాగేందుకు నీరు లేక వాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాగేందుకు నీరు కావాలంటే సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడి నుంచి వాహనాల్లో వెళ్లి క్యాన్‌ల ద్వారా తెచ్చుకుని దాహార్తిని తీర్చుకునే పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొంది. ఈ గ్రామంలో అవసరం మేర నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. అయితే అధికారులు, పంచాయతీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉన్న నాలుగు బోర్లు మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మారి శిధిలావస్థకు చేరడంతో తాగునీటి కోసం కష్టాలు పడుతున్నామని దళిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో తాగునీటి ఎద్దడి ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మ త్తులకు నోచుకోక శిధిలమైన బోర్లను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి నీటి కష్టాలు తీర్చాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ తాగునీటి కష్టాలు సైదాపురం మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఉన్న పరిస్థితి నెలకొంది. వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంగా అధికారులు స్పందించి ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తోచం నీటి సమస్యపై ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా ఆ గ్రామంలో ఉన్న నీటి సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి గ్రామస్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా స్థాయిలో జీవనోపాదుల కల్పనపై సర్వే : డిఆర్డిఏ



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధిం చిన జీవనోపాదుల కల్పనపై జిల్లా వ్యాప్తంగా సర్వే చేస్తున్నట్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సెర్ప్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యుల జీవనోపాదుల కల్పన వాటి ద్వారా ఆయా కుటుంబాలు పొందుతున్న ఆదాయంపై ఎస్ హెచ్ జి లైవ్లీ హుడ్ సర్వే యాప్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1221 గ్రామ సమాఖ్యలో ఉన్న 37905 సంఘాలలోని 3,77,540 మంది సభ్యుల యొక్క జీవనోపాదులు వాటి ద్వారా ఆ కుటుంబాలు పొందుతున్న ఆదాయాన్ని సీఆర్పీల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. సీసీలు, ఏపీఎంల పర్యవేక్షణలో ఈ సర్వే జరుగుతోందని పేర్కొన్న ప్రాజెక్టు డైరెక్టర్ స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాదుల కల్పనను మరింతగా పెంచే లక్ష్యంగా ఈ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాదుల కల్పనలో భాగంగా తయారు చేస్తున్న ఉత్పత్తులు, వాటి మార్కెటింగ్ సౌకర్యము, వారికి వస్తున్న ఆదాయం తదితర వివరాలను ఈ సర్వే ద్వారా తెలుసుకుంటున్నామన్న ఆమె ఆయా రంగాలలో వారు మరింతగా రాణించేందుకు అవసరమైన శిక్షణలు కూడా ఇవ్వనున్నామన్నారు.

## మైనార్టీల సంక్షేమమే లక్ష్యం: మంత్రి సతీమణి రమాదేవి

**నెల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరులోని గోమతి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారి సతీమణి రమాదేవి గారు ముస్లిం మైనార్టీ నేతలు,మత పెద్దలతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు, మైనార్టీల సంక్షేమం మరియు భవిష్యత్ కార్యాచరణపై ఈ సందర్భంగా వారు సుదీర్ఘంగా చర్చించారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మత పెద్దలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** విద్యార్థులు కష్టపడి చదివి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి ఫలితాలను అందించాలని సరస్వతీ పూజ జరిపి పిల్లలను ఆశీర్వదించడం ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన మాజీ నావీ భాస్కరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి జూనియర్ కలశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మములా జాన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల పేరుతో భారీ మోసం

**- పోలీసులు దర్యాప్తులో బయటపడ్డ బెట్టింగుల కోణం**

**- ఇద్దరు అరెస్ట్, రూ.34,65,800 నగదు స్వాధీనం - రూ. కోటిన్నరకు పైగా నగదు సీజ్**



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఇన్వెస్ట్మెంట్ పేరుతో ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు ముద్దాయిలను బాలాజీ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో ఆ ఇద్దరు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు నిర్వహిస్తున్నట్లు పోలీ సులు గుర్తించారు. ఈ సంఘటనలో భారీ మొ త్తంలో నగదును స్వాధీనం చేసుకోవడం విశే షం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు..

**- కేసు పూర్వపరాలు:** స్థానిక ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఓ బాధితుడు ఈనెల 19వ తేదీ తనకు బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన వేణు అను అతను పరిచయం అయి ఇన్వెస్ట్మెంట్ పేరుతో అధిక లాభాలు పొందవచ్చని మాయమాటలు చెప్పి, సుమారు రూ.53 లక్షలు ఇన్వెస్ట్ చేయించాడు. ఎన్ని సార్లు అడుగుతున్నా నగదు ఇవ్వకుండా, మభ్యపెడుతూ ముద్దాయి పలువిధాలుగా బెదిరిస్తున్నట్లు, మోసపోయానని గ్రహించి బాలాజీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు బాలాజీ నగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసారు.

**- కేసు ఛేదన:** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య సూచనల మేరకు, టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో, బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు తన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ముద్దాయి కోసం బుచ్చిరెడ్డిపాలెంకు వెళ్లి పరిశీలించగా, అక్కడ ముద్దాయిలు కూసెట్టి వేణు, బిట్ర వెంకటరమణ వెంకటరమణలు, తమ బంధువులతో కలిసి ఆర్ 777యుఎస్ అనే లింక్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ ఆడిస్తున్నట్లు గుర్తించారు. ముద్దాయిలను విచారించగా, వేణు మరికొందరు ఆర్గనైజర్లుగా ఉంటూ, వెంకటరమణ నగదును తీసుకొని వచ్చి ఆర్గనైజర్లకు ఇస్తున్నట్లు వెల్లడైంది. అంతే కాకుండా ఎవరైనా బెట్టింగ్ ఆడే వారు వారి వద్దకు వచ్చి గొడవ చేస్తే వారిని కత్తులతో భయపెట్టి, బెదిరిస్తున్నట్లు వెల్లడైంది. ముద్దాయిల వద్ద నుండి రూ. 34,65,800 నగదు, ఒక ల్యాప్టాప్, టీవీ, రెండు కత్తులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 1,64,74,600 నగదును ఫ్రీజ్ చేయించారు. ఈ కేసులో మిగిలిన ఆర్గనైజర్ లను కూడా త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అధిక లాభాలు వస్తాయని చెప్పి ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసం చేసే వారి మాటలకు ప్రజలు లోనుకావద్దని ఎస్పీ హితవు పలికారు. క్రికెట్ బెట్టింగ్ ఆడినా, నిర్వహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇన్వెస్ట్మెంట్, బెట్టింగ్, జూద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపరచిన బాలాజీ నగర్ సీఐ కె. సాంబశివ రావుని, యస్.ఐ పి. విజయ్ శ్రీనివాస్, హెచ్‌సిలు కేవీ సుధాకర్, సిహెచ్ రమేష్, జయరామయ్య, శివకుమార్, కానిస్టేబుళ్లు శ్రీహరి, పార్ధసారది, సాయి కిషోర్, లాజర్ లను ఉన్నత అధికారులు అభినందించారు.